# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 27 డిసెంబర్ 2025


## తిలక్‌నగర్‌లో సింగరేణి పైప్‌లైన్ లీకేజీ

### -వృథాగా పోతున్న మంచినీరు



**గోదావరిఖని, డిసెంబర్ 26 (నినాదం):** గోదావరిఖని తిలక్‌నగర్ పరిసరాల్లో సింగరేణి తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవ్వడంతో నిరంతరం మంచినీరు వ ృథా అవుతోంది. సుమారు వారం రోజులుగా కొనసాగుతున్న ఈ లీకేజీ కారణంగా పెద్ద మొత్తంలో నీరు క్వార్టర్ లైన్ ప్రాంతంలోకి చేరుతోంది.నీటి సరఫరా విభాగానికి పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు స్పందన లభించలేదని సింగరేణి కార్మికుల కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. తాగునీరు కొరత ఉన్న సమయంలో ఇలా నీటి వ ృథా జరగడం బాధాకరమని స్థానికులు పేర్కొన్నారు. పైప్‌లైన్‌ను అత్యవసరంగా మరమ్మతు చేసి, నీటి వ ృథాను అరికట్టాలని నివాసితులు అధికారులను కోరుతున్నారు.

### అభ్యర్థుల గెలుపులో

## బాధ్యతతో వ్యవహరించాలి

### -ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 26,(నినాదం):** రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల గెలుపుకు ఇంచార్జ్ లు బాధ్యతతో వ్యవహారించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కన్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ గా అభ్యర్థి గెలుపుకు కీలకంగా వ్యవహరించిన యైటింక్లయిన్ కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ ను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లో సైతం ఇలాగే పనిచేయాలని సూచించారు.ఒక అభ్యర్థిని ప్రకటించినప్పుడు ఇంకొకరు కొంచెం త్యాగం చేయాల్సిన అవసరం ఉంటుందని.. ఉండే ఒకే పదవికి అందరికీ అవకాశాలు ఒకసారి రావని.. పార్టీ కన్నతల్లి లాంటిదని అలాగే పని చేయాలని అన్నారు.. అలా త్యాగం చేసినప్పుడే ఇంకోసారి అధిష్టానం గుర్తించి గౌరవిస్తుందని తెలిపారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధనే లక్ష్యం

### -అర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

### -వకీల్ పల్లి మైన సందర్శన



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 26, (నినాదం):** రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు క ృషి చేయాలని రామగుండం రీజియన్-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వకీల్ పల్లి మైన్ ను సందర్శించారు. ముందుగా ఏజెంట్ ఆఫీసులో మ్యాప్ ద్వారా మైన్ లోని బొగ్గు వెలికితీత, యంత్రాల పని తీరు, చెప్పాడుతున్న రక్షణ చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో రక్షణకు అత్యంత ప్రాధాన్యాతనివ్వాలని సూచించారు. ఉత్పత్తి ఉత్పదాకత కన్నా ఉద్యోగుల రక్షణే యాజమాన్యానికి ముఖ్యమని చెప్పారు. ప్రతీ ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనిస్థలాలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రణాళికబద్దంగా నిర్దేషిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమష్టి క ృషితో సాధించాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి మైన లోకి దిగి కంటిన్యూస్ మైనర్, వివిధ యంత్రాల పని తీరు, పనిస్థలాలను ప్రత్యేక్షంగా పరిశీలించి తగిన సూచనలు, సలహాలు చేశారు. అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ పూర్తి పనిగంటలను సద్వినియోగించుకోవాలని అన్నారు. జీఎం వెంట ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, గ్రూప్ ఏజెంట్ నెహ్రు, మైన్ మేనేజర్ పాక రవికిరణ్, గ్రూప్ ఇంజనీర్ వీకే రెడ్డి, సర్వేయర్ రహమతుల్లా తదితరులు ఉన్నారు.

## ఘనంగా కామ్రేడ్ కేవలం ముదిరాజ్ వర్ధంతి



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబం్26(నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ముది రాజ్ నిర్మల్ జిల్లా కోరు కమిటీ ఆధ్వర్యంలో... కామ్రేడ్ కేవలం కిషన్ ముదిరాజు వర్ధంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిం చడం జరిగిందిలి. నాయకులు మాట్లాడుతూ...మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో కేవల్ కిషన్ ముదిరాజ్ గారి జాతర కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే అధికారికంగా గుర్తించబడిన జాతర అని అన్నారు . కేవల్ కిషన్ ముదిరాజ్ గారు పేదల కోసం పరితపించిన తెలంగాణ పోరాటాల యోధుడు , దోపిడీదారుల గుండెల్లో దడ పుట్టించి , రైతు కూలీల కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రజల మనిషి అని , కేవల్ కిషన్ గారు విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలలో పాల్గొని పేదల అభ్యున్నతి కోసం భూస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడాడని గుర్తు చేశారు . మెదక్ జిల్లా చేగుంట మండలంలో జరుగుతున్నటువంటి జాతర కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల వారు పెద్ద ఎత్తున ఎడ్ల బండ్లపై జాతరకు వెళ్లి కేవల్ కిషన్ విగ్రహానికి నివాళులర్పిస్తారని తెలిపారు .అనంతరం నాయకులు నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కోర్ కమిటీ నాయకులు పాల్గొన్నారు .

# జర్నలిస్టుల డిమాండ్‌లను నెరవేర్చాలి

### టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 26. (నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో గత నాలుగు రోజులుగా న్యాయబద్ధమైన డిమాండు తో ధర్నా చేస్తున్న జర్నలిస్టుల ప్రధాన డిమాండ్ అయిన ఇళ్ల స్థలాల కేటాయింపును ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి డిమాండ్ ను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగవ రోజు వారు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులతో పాల్గొని వారికి సంపూర? మద్దతు తెలియజేశారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ పత్రికారంగం, ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమని, మీడియా అనేది, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ముఖ్య భూమిక పోషిస్తుందని, కావున ప్రభుత్వం అన్ని రకాలుగా జర్నలిస్టులకు తోడ్పాటున అందించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే మీడియానే ప్రధానమని, కావున రాజకీయ నాయకులు, ప్రభుత్వ పెద్దలు జర్నలిస్టులకు అన్ని వేళల్లో అండదండగా ఉండాలని వారు ప్రభుత్వానికి సూచించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి క ృషా?రావు గారు మరియు శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు వెంటనే జర్నలిస్టుల సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ తో పాటు, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భూమన్న, గౌరవాధ్యక్షులు ప్రశాంత్ నాయకులు రేగుంట నరసయ్య, నవీన్ కుమార్, శేఖర్, భూమన్న మొదలగువారు పాల్గొన్నారు.

## భారత గడ్డ పై ఎర్ర జెండాకు నేటికి 100 సం.రాలు

**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 26 (నినాదం):** సి.పి.ఐ,పార్టీ 101వ వార్షికోత్సవం సందఠరేగా సీ.పీ.ఐ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ చేసిన సి.పి.ఐ, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం. ఈ కార్యక్రమానికి సి.పి.ఐ,జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26 న సి.పి.ఐ,పార్టీ కాన్పూర్లో ఆవిరవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి,చట్టసభల్లో కార్మికుల కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సి.పి.ఐ,పార్టీకి ఉన్నది అన్నారు. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని తాండ్ర సదానందం గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి,మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగింది అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సి.పి.ఐ,పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సి.పి.ఐ,పార్టీ కీలక పాత్ర వహించిందని అన్నారు.బడుగు,బలహీన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం ప్రజల పక్షాన కార్మిక,కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ అది ఏకైక పార్టీ సి.పి.ఐ అన్నారు. సి.పి.ఐ,పార్టీకి నేటికి పురుగు



పోసుకొని 100 సం,రాలు పూర్తి చేసుకుందని అన్నారు.ఇందులో భాగంగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మం జిల్లాలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల కార్యదర్శి పూసల రమేష్,సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, పెద్దపల్లి పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్,పార్టీ ప్రజాసంఘాల నాయకులు బాలసాని లెనిన్,చంద్రగిరి ఉదయ్, పెర్క శివ,పెర్క శ్రీకాంత్,ఆరెపల్లి రాకేష్, కల్లేపల్లి రవి,ఇరుగురాళ్ల వంశీ తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో కార్మికవర్గానికి నష్టం

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో కార్మికవర్గానికి నష్టం**

**-సీపీఐ మండల కార్యదర్శి రాజారత్నం**

**-ఘనంగా పార్టీ శతజయంతి ముగింపు వేడుకలు**



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 26 (నినాదం):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నియంత ధోరణితో కార్మిక కర్షక వర్గంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత్ కమ్యూనిస్ట్ పార్టీ కమాన్ పూర్ మండల కార్యదర్శి కె.రాజారత్నం అన్నారు.శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ముగింపు ఉత్సవాల సందఠరేగా కమాన్‌పూర్ మండల సమితి ఆధ్వర్యంలో యైటింక్లయిన్ కాలనీ ఏఐటీయూసి, సీపీఐ ఆఫీసులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొండ్ర సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కందుకూరు రాజరత్నం మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్దకాలంగా కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ వస్తోందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటోందని విమర్శించారు. కార్మిక చట్టాలను బలహీనపరచడం, ప్రైవేటీకరణను ప్రోత్సహించడం, ఉద్యోగ భద్రతను కాలరాయడం వంటి నిర?యాలు కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ధరల పెరుగుదల, వేతనాల స్థబ్దత, సంక్షేమ పథకాల కుదింపు వల్ల కార్మికులు జీవన పోరాటంలో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సహా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కార్మిక ఉద్యమాల ముందున్న ప్రధాన బాధ్యత అని, కార్మికుల హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఐక్య పోరాటాలు మరింత ఉధ ృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేయడమే శత జయంతి ముగింపు ఉత్సవాల సారాంశమని అన్నారు. బ్రాంచ్ సహాయ కారదర్శి బి. శ్యాంసన్ అధ్యక్షతన్ జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గంధం సాంబశివరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, నాయకులు పెరిక మొగిలి,సెగ్గం శంకర్ ,సిహెచ్.మహేందర్, వెంకటేష్ ,చొప్పరి శంకర్, పిడుగు రమేష్, సాగే క ృష? , శ్రీనివాస్, రాయమల్లు, రహీం, మల్లేష్, సురేష్ పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 26.(నినాదం):** అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే నిర?యం తీసుకోవాలని అన్నారు. నిర్మల్ లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఢీ1 పట్టాల పేరుతో అన్యాక్రాంతం చేశారని దీనిపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. లేదంటే రాబోయే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో పాత్రికేయులకు అండగా నిలిచి వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చే దిశగా క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, బీజేపీ జిల్లా




ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్ (చందు), పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, జిల్లా %దీజేవీ% అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, నరేందర్, నవీన్, పట్టణ నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్ , భరత్, విజయ్, బంటి, తో పాటు నిర్మల్ జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## సిరాల ప్రాజెక్టు ద్వారా 600 ఎకరాలకు సాగునీరు అందిస్తాం

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 26.(నినాదం):** సిరాల ప్రాజెక్టు ద్వారా 600 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం సిరాల ప్రాజెక్ట్ కాలువ ద్వారా రబీ పంటకు సాగునీటిని విడుదల చేసిన సందఠరేగా ఆయన మాట్లాడారు. భారీ వర్షాలకు గత రెండు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు కట్ట తెగిపోతే, ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 12 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పూర్తి చేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేసిన సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క ృతజ్ఞతలు చెప్పారు. నిధులు మంజూరైనా ఏడాది కాలంలోనే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడాన్ని ఆయన అభినందించారు. నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ఈ క్రమంలోనే చెరువుల నిర్మాణానికి, లిఫ్ట్ ల పునః ప్రారంభానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమం లో ఇరిగేషన్



ఇ. ఇ. అనిల్ కుమార్ సిరాల, ఇలేగాం, దేగాం గ్రామ సర్పంచ్ లు కదం సునంద, సిరం రాజమణి శ్రీనివాస్, సిరం సుష్మరెడ్డి, చింతల్ బోరి సర్పంచ్ పండిత్ రావ్ పటేల్,మాజీ ఎంపిపి రజాక్, సీనియర్ నాయకులు సొలంకి భీంరావ్, నాయకులు కాంబ్లె సుభాష్ చంద్రకాంత్ పటేల్, బాలాజీ పటేల్, వెంకట్ రావ్ పటేల్ ఉపసర్పంచ్ లు శివాజీ,శ్రీనివాస్, గ్రామ పెద్దలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గెలిచిన ఓడిన అభ్యర్థులు

## కలిసిమెలిసి ఉండండి

### -అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 26 (నినాదం)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు, ఓడిన అభ్యర్థులు కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలోని తన నివాసంలో సర్పంచ్ గా గెలిచిన నక్క బంగారయ్య, ఉపసర్పంచ్ జంపన్న, వార్డు సభ్యులను, ఓడిపోయిన సర్పంచ్, వార్డు సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఒకరిని ఒకరు చేతులను కల్పించి ఎన్నికల వరకు రాజకీయాలు ఎన్నికలు ముగుసాయి కాబట్టి కలిసి ఉండాలని కోరారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలను పక్కనపెట్టి అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో యువకులే సర్పంచు, వార్డు సభ్యులుగా పోటీ చేయడం అభినందించదగ్గ విషయమని, యువకుల్లో చైతన్యం పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుంటి శేఖర్, శ్రీనివాసరావు, మంద తిరుపతి రెడ్డి, గువ్వల రాములు, బాలరాం ఆచారి, మన్యం యాదవ్, వడ్డేమాన్ వెంకటస్వామి, మునీంద్ర, యాది, రాముడు, ఏదుట్ల రవి, లవ కుమార్, మిట్ట కడుపుల పులేందర్, జనిగే కేశవులు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లివింగ్ స్టన్ మరణం బాదాకరం

### -మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 26 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ లివింగ్ స్టన్ అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాదులో మ ృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి వనపర్తి లోని వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణి? ప్రార్థిస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు నివాళులర్పించిన వారిలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్, పలుస శంకర్ గౌడ్, పోతులపల్లి యాదయ్య, కలకొండ రమేష్ చంద్ర, అమరేందర్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## విదేశీ విద్య ఉపకార వేతనానికి దరఖాస్తులు చేసుకోండి

### -జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎండి. అఫ్జలుద్దిన్

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 26 (నినాదం) విదేశీ విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎండి.అఫ్జలుద్దిన్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సి.ఏం. ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం క్రింద విదేశీ విద్యలయాలో పి.జి.డాక్టరేట్ పిహెచ్ ఉన్నత విద్యనబ్యాసించాలనునే మైనారిటీ విద్యార్థులు ఈనెల 20 నుండి జనవరి 19 సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులను ఆన్లైన్లో (www.telaganaepass.cgg.gov.in)లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.సి.ఏం.ఓవర్సీస్ మైనారిటీస్ విద్యార్థులు విదేశీ విద్యాలయాలలో అడ్మిషన్ తేది. 01.07.2025 నుండి 31.12.2025 లలో అడ్మిషన్ అయి ఉండాలని, విద్యార్థుల కుటుంబ ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, ఎంపికైన వారికి రూ.20 లక్షల ఉపకార వేతనంతో పాటు విమాన ప్రయాణ ఖర్చులకు రూ.60 వేలు ఇవ్వడం జరగతుందని ఆయన పేర్కొన్నారు. (www.telagana epass.cgg.gov.in)లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో 7207854914 నంబరులో సంప్రదించాలని సూచించారు.ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది.19.01.2025 సాయంత్రం 5.00 వరకు దరఖాస్తులను ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన తర్వాత తమ హార్డ్ కాపీలను ATTSTED చేసి 2 సెట్ లను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయములో సమర్పించాలని అఫ్జలుద్దీన్ కోరారు

## మాల ధారణ పూర్వజన్మ సుకృతం

### -మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 26 (నినాదం):** మాల ధారణ పూర్వజన్మ సుకృతం అని, మండల పూజ నిర్వహించడానికి నాకు అవకాశం దొరకడం అదృష్టమని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో దేదీప్యమానంగా నిర్వహించారు.

## పెంపకందారులు ఆర్థిక స్వావలంభన సాధించాలి



**పాలేరు, డిసెంబర్ 26 (నినాదం):** గొర్రెలు,మేకల పెంపంకదారులు ఆర్థిక స్వావలంభన సాధించాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు.మండలం లోని రాయగూడెం లో శుక్రవారం ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడారు. పెంపకందారులు ఆర్థిక స్వావలంభన సాధించేందుకు మూగ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం పెంపకందారుల కు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతీ రైతు గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందును త్రాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్,జిల్లా పశుగణాభివ ృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు.కాళంగి వెంకన్న,జైరు లక్ష్మినారాయణ,బోయిన రామనాధం,వీరబాబు,కోసూరి రాజాబాబు, తిరపయ్య,వెంకటనారాయణ,గిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చర్చి అభివృద్ధికి రూ.1.లక్ష విరాళం..!



**పాలేరు, డిసెంబర్ 26 (నినాదం):** నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చర్చికి సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ రూ.1 లక్ష ఆర్థిక సహాయంను అందించారు. మండలంలోని అమ్మగూడెంలో శుక్రవారం చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రైస్తవ భక్తులకు,క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.చర్చి ని మరింత అభివ ృద్ధి చేసేందుకు చర్చి నిర్వహాకురాలు వందన కు రూ. 1. లక్ష నగదు ను విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు,క్రైస్తవు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మద్దులపల్లి సర్పంచ్



**మహాదేవపూర్, డిసెంబర్ 26, (నినాదం):** ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత వార్డు సభ్యులతో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా మంత్రికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, యువకులు మహి, సురేష్, విజయ్, సడవలి కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సాధారణ పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, రామారావు, సురేందర్, సమ్మయ్య, దుర్గయ్య, రాకేష్, రవి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పార్టీలోకి నాయకులు వస్తుంటారు పోతుంటారు

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



**మహాదేవపూర్, డిసెంబర్ 26, (నినాదం):**స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలోకి నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ క్యాడరే పార్టీకి ధైర్యం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం పలిమెల మండలం సర్వాయిపేట లో లంగరి రవీందర్ నివాసంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించారు. మనోధైర్యం కోల్పోవద్దని మండలంలో నాయకులు పార్టీ మారితే అన్నా మేమున్నామంటూ ఈ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి నాయకునికి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అభయమించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, పోల్సాని వంశీ, తడకల రమేష్, ఆన్కారి ప్రకాష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ బదిలీ



**మిర్యాలగూడ, డిసెంబర్ 26(నినాదం):** మిర్యాలగూడ సబ్ కలెక్టర్, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ నారాయణ్ నారాయణ్ పేట జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీ అయ్యారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ గా సెప్టెంబర్ 5, 2024న బాధ్యతలు చేపట్టారు. సబ్ కలెక్టర్ గా ఉన్న ఆయనకు నవంబర్ నెలలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అదనపు బాధ్యతలు అప్పగించారు. మిర్యాలగూడలో ఉన్న సుమారు 16 నెలల కాలంలో కనపడని ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపారు. అందరికి కనపడే రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని పోస్టుకు తగ్గట్టు తీర్చి దిద్దారు. ప్రజలకు అందుబాటులో ఉన్నారు.

# మరో వందేళ్లయినా ప్రజాక్షేత్రంలోనే..

**ఈ దేశంలో శతవసంతాలు**
**పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ**
**సమ సమాజం, సమానత్వమే ఏకైక ఏజెండా**
**జనవరి 18న ఖమ్మంలో**
**5 లక్షల మందితో భారీ బహిరంగ సభ**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**
**జిల్లాలో ఘనంగా సిపిఐ శతవసంత వేడుక**
**కొత్తగూడెం కేంద్రంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణలు**







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్26(నినాదం):** ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిరవించి వందేళ్లు పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంకాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందరరేగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీన్ సెంటరు చేరుకుంది. ఆ సెంటర్లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హామీల వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు.

అనంతరం పాషా మాట్లాడుతూ 1925లో కాన్పూరులో ఆవిరవించిన సిపిఐ నేటితో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారతజాతీయ స్వతంత్రోధ్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న ఆస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థావనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా వనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గరరేలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కమ్యూనిజం అజేయం.. అజరామరం

- **సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ సభలో సీపీఐ నేత భాగం**




**ఖమ్మం డిసెంబర్ 26 (నినాదం):** కమ్యూనిజం అజేయం.. అజరామరమని మరో వందేళ్ళు ప్రజల హృదిలో కమ్యూనిజం నిలిచి వుంటుందని సిపిఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రజా పక్షాన సి.పి.ఐ చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ వందో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ పతాకాన్ని హేమంతరావు ఆవిష్కరించగా, పార్టీ కార్యాలయం గిరిప్రసాద్భవన్పై పార్టీ పతాకాన్ని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం గిరిప్రసాద్భవన్లో మందడపు రాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ 1925 డిశంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిన సి.పి.ఐ వందేళ్ళ సుదీర్ఘ ప్రస్తానంలో అనేక పోరాట విజయాలను సాధించిందన్నారు. ఆవిర్భావం నుంచి అనేక నిర్భందాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలతోపాటు, రైతులు, యువజనులు, మహిళ, విద్యార్థి, వ్యవసాయకార్మిక సమస్యలపై చారిత్రిక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్రలో తెలంగాణ, రైతాంగ సాయుధపోరాటం, సువర్ణాక్షర లిఖితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేలమంది అమరులైయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజంపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి జన జీవితంలో గొప్ప మార్పుతెచ్చిందన్నారు. వందేళ్ళ సుదీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్ పోరాటాలకు ప్రజలను కార్యోన్ముకులను చేసిందేకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు హేమంతరావు తెలిపారు. జనవరి 18 సాయంత్రం 4 గంటలకు ఖమ్మం డిగ్రీకళాశాల మైదానంలో లక్షలాది మందితో బహిరంగసభ నిర్వహించనున్నామని, ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతోపాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రానున్నారని హేమంతరావు తెలిపారు. కేరళ, కర్నాటక, తమిళనాడు, పాండ్చేరి రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు 40 దేశాల నుంచి సౌహార్ధ సందేశం ఇచ్చేందుకు ప్రతినిధులు తరలిరానున్నారన్నారు. ఈ చారిత్రక సభను జయప్రదం చేసేందుకు జనవరి 1 నుంచి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జనవరి 18న జరిగే బహిరంగసభకు సంబంధించి జనవరి 3 తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రధాన గ్రామాలు, పార్టీ ప్రభావితగల ప్రాంతాలలో జనరల్బాడీ సమావేశాలు నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. జనవరి 3వ తేదీన శతవసంతాల ముగింపు వేడుకల సభ విజయవంతంలో భాగంగా వేంసూరు జాతా ప్రారంభమవుతుందని, 3 నుంచి 7వ తేదీ వరకు ఐదు రోజులపాటు అన్ని మండలాలలో జాతా నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 9న జిల్లా వ్యాపితంగా అన్ని గ్రామాలలో ప్రభాతభేరి నిర్వహించనున్నామని 10వ తేదీన అన్ని మండల కేంద్రాలలో బెలూన్లు ఎగర వేయడం జరుగుతుందని, 13 నుంచి 16వ తేదీ వరకు మైక్ ప్రచారం నిర్వహించనున్నామన్నారు. ఖమ్మం నగరంలో వారం రోజులపాటు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నామని హేమంతరావు తెలిపారు. ఈసభలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండిసురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్రసమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలు మెచ్చేలా పల్లెపాలన : బాగం**

ప్రజలు మెచ్చేలా వల్లెపాలన ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని సి.పి.ఐ ప్రజా ప్రతినిధులు పనిచేయాలని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు భాగం హేమంతరావు కోరారు. సి.పి.ఐ పక్షాన గెలిచిన గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లను శుక్రవారం స్థానిక గిరిప్రసాద్భవన్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తన, పరభేదం లేకుండా అన్నివర్గాల ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు, పల్లెలో ప్రశాంతతను కాపాడాలని గ్రామానికి కమ్యూనిస్టుపార్టీ మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండిసురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు, మండల కార్యదర్శులు ఆయా గ్రామాల పార్టీ నాయకులు హాజరయ్యారు.

## గ్రామాల్లో అధికమైన కోతులు, కుక్కల బెడద

**జంకుతున్న జనాలు...ఆగమవుతున్న పంటలు**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో కొంతకాలంగా గ్రామాల్లో కోతుల గుంపులు మరింత అధికమయ్యాయి. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ దాడులు చేస్తుండడంతో ప్రజలు బజార్లలో తిరగలేని పరిస్థితి దాపురించింది. తలుపులు తీసి వుంచితే చాలు ఇండ్లల్లో జోరబడి బీభత్సం చేస్తున్నాయి. వండిన అన్నం కూరలు పండ్లు ఆగమాగం చేస్తున్నాయి. సిమెంటు రేకుల ఇళ్లు పగల గొడుతున్నాయని గ్రామ వాసులు తెలుపుతున్నారు. పెరట్లో నాటిన కూరగాయలను ఇంకా ఖాళీ స్థలాల్లో పెంచుకున్న సపోట, జామ ,బొప్పాయి, అరటి వంటి పండ్ల చెట్లను ఆగమాగం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటినిఅదిరిస్తే బెదరక పోగా మనుషుల మీద తిరగబడి గాయప రుస్తున్నాయి.చిన్న పిల్లల పట్ల పెద్దలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినాకోతుల దాడిలో ఇప్పటికే అనేక మంది గాయాలపాలైన ఘటనలు న్నాయి కోతుల కారణంగా రైతులు పప్పు ధాన్యాల సాగుకు దూరమైయ్యారు. గతంలో మెట్ట ప్రాంత రైతులు వేరుశనగ, కంది, పెసర, అలిచంద,బొబ్బెర, మినప, వంటి పంటలను సాగు చేసేవారు. ప్రస్తుతం ఆ పంటల సాగు కనీసం ఒకటి రెండు శాతం కూడా వుండటం లేదు. ఇక బావులు బోర్ల కింద సాగు చేసే కూరగాయల తోటల సాగు కూడాపూర్తిగా తగ్గించారు.ట మాటా, బెండకాయ, బీరకాయ, దొ సకాయ, సోరకాయల పంటల పట్ల రైతులకు ఆశక్తి తగ్గింది. అనేక గ్రామాల్లో కోతులు విచ్చలవిడిగా తిగుతున్నా పట్టించుకునే దిక్కే లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోతుల నివారణ గురించి అధికారులు ప్రజా ప్రతినిధుల చర్యలు కరువైయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చోట్ల పోటీ చేసిన అభ్యర్థులు కోతల ను పట్టిస్తామని హామీలు కూడా ఇచ్చారు. ప్రజల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని కోతుల నివా రణకు అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

**తీవ్రమైన కుక్కల బెడద...**

ఒకవైపు కోతులతో మరోవైపు కుక్కలు చేస్తున్న దాడులతో మండల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల మండల వ్యాప్తంగా కుక్కలు దాడి చేసిన సంఘటనలు అనేకముగా ఉన్నాయి. మండలంలోని ఓ గ్రామంలో ఒక్కరోజే ఆరుగురుపై కుక్కలు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇలా ఒక గ్రామం కాదు ప్రతి గ్రామంలో వీధుల వెంట కుక్కలు విపరీతంగా పెరిగాయి. రోడ్లపై వెళుతున్న వాహనదారులపై సైతం దాడికి దిగుతున్నాయి. ప్రస్తుతం గ్రామాలలో సర్పంచులు కొలువుదీరి ఉన్నారు. కుక్కల నివారణకు తప్పనిసరిగా చర్యలు చేపట్టాలని ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని ప్రజల కోరుతున్నారు..

# పంచాయతీలకు మహర్దశ !

- **సర్పంచులకు కొత్త సంవత్సరం కానుక**
- **పెద్ద పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు**
- **నిధులు మంజూరు చేస్తామని సీఎం ప్రకటన**



**కోదాడ/నినాదం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్ లకు కొత్త సంవత్సరం కానుక ప్రకటించారు. పెద్ద పంచాయతీలకు రూ10లక్షలు, చిన్న పంచాయ తీలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో సర్పంచ్లలో జోష్ పెరిగింది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉండగా, ఇందులో దాదాపు 80 శాతం చిన్న పంచాయతీలే ఉన్నాయి. పంచాయతీలకు ప్రధాన ఆదాయం 15వ ఆర్థిక సంఘం నుండే వస్తుంది. జనాభా ప్రాతి పదికన వచ్చే ఈ నిధులు తలసరిగా రూ.1670 చొప్పున వస్తాయి. పెద్ద గ్రామపంచాయతీల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరిగే చోట, వెంచర్ల ఏర్పాటు, పారిశ్రమిక వాడల్లో పన్నులు, వాణిజ్య సముదాయాల ఆదాయంతో కొంత మేర మెరుగైన ఆదాయం వస్తుంది. ఇక చిన్న గ్రామపంచాయతీల్లో కనీసం ఇంటి పన్ను కూడా వసూలు చేయలేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో 500 జనాభా కలిగిన తండాలను, ఆవాస ప్రాంతాలను పంచాయతీ లుగా ఏర్పాటు చేశారు. అప్పట్లో కొన్ని రాజకీయ కారణాల వలన 500 లోపు జనాబా ఉన్న ప్రాంతాలు కూడా పంచాయతీలుగా ఏర్పడ్డాయి. సంబంధిత కొత్త గ్రామపంచాయతీల్లో కొన్నిటికీ 2019లో ఎన్నికలు జరిగినప్పటికీ, మిగతా వాటికి ప్రస్తుతం ఎన్నికలు జరిగాయి. చిన్న పంచాయతీలకు నిధులు సరిపోక జీతాలు చెల్లించలేక, వీధి దీపాలు ఏర్పాటు చేయలేక, ట్రాక్టర్, ఆటోల ఈఎంఐలు చెల్లించలేక నానా అవస్థలు పడ్డారు. డీజిల్ పోయలేని స్థితిలో మరమ్మతులు చేయలేక ట్రాక్టర్లను మూలన పడే శారు. ఈ క్రమంలో పాపన్నపేట మండలంలో ముగ్గురు సర్పంచ్లు ఆస్తులు కూడా అమ్ముకు న్నారు. కొత్తగా ఏర్పడిన తమ్మాయపల్లి పంచాయ తీకి భవనం లేకపోవడంతో, మూతబడిన పాఠశా లలో కార్యాలయం నడుపుతున్నారు.

**మూడు విధాల ఆదాయం**

పంచాయతీలకు మూడు రకాలైన ఆదాయలు ఉంటాయి. ఇంటి పన్ను, నీటి పన్ను, వ్యాపార పన్ను, వారాంతపు సంతల పన్ను, పంచాయతీ స్థలాలు అద్దెకివ్వడం ద్వారా వచ్చే ఆదాయం వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం స్టాంపు డ్యూటీ వాటా, భూముల కొను గోలు, రిజిస్ట్రేషన్లు, ఆర్థిక సంఘం ద్వారా అభివృ ద్ధి, పనుల కోసం ఇచ్చే సాధారణ గ్రాంట్ల ద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుంది. కేంద్రం ద్వారా ఐదేళ్ల కోసారి ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాల్లోకి వస్తాయి.

**సీఎం నిర్ణయం అభివృద్ధికి సంకేతం**
**– మట్టపల్లి నరేష్ గౌడ్ (సర్పంచ్), పాలవరం, అనంతగిరి మండలం**



గ్రామపంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడం అభివృద్ధికి సంకేతం. గతంలో ఇలా ప్రత్యేక నిధులు ఇచ్చిన దాఖలాలు లేవు. పెద్ద పంచాయతీకి రూ.10, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు కొత్త సంవత్సర బోనస్ గా భావిస్తున్నాం. వాటితో గ్రామంలో తక్షణ అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేస్తాం.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సర్వే




**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 26 (నినాదం):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం పిల్లలమర్రి గ్రామంలో అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత సర్వేను నిర్వహించారు . ఈ సందరరేగా యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు చీకూరి కృష?, గోరెంట్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువత నైపుణ్యాలను ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి ఈ సర్వే తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ
27 డిసెంబర్
2025


## స్నేహితుని కుటుంబానికి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

40 వేలు కుటుంబ సభ్యులకు అందించిన 1998-1999 బ్యాచ్ 10 వ తరగతి విద్యార్థులు



**మిర్యాలగూడ. డిసెంబర్ 26( నినాదం):** అనారోగ్యానికి గురై మృతి చెందిన స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు మండల పరిధిలోని అలగడపకు చెందిన చేయూత ఫౌండేషన్1998-1999 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా చేయూత ఫౌండే షన్ అధ్యక్షులు మనోవర్తి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ, తమతో పాటు చదువుకునీ ఇటీవల అకస్మాత్తుగా అనారో గ్యానికి గురై మరణించిన షేక్ సైదులు కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ చేయూత ఫౌండేషన్ ద్వారా తమ వంతు చేయూతను అందించామన్నారు. తమతో పాటు చదువుకుని చిన్న వయసులోనే అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకర మని వారి కుటుంబాన్ని తమ చేయుత ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళలా ఆదుకుం టామని తెలిపారు. చేయూత ఫౌండేషన్ సభ్యులు ముసిలి శ్రీను,కత్తి అంజి,గం గయ్య, పూసపాటి సైదులు,మంద శ్రీను, వెంకటయ్య,మంద వెంకన్న, సురేష్, రామన్న, కాటయ్య తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయం అభివృద్ధికి 2,01,116

చండూర్ మాజి ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న



**మునుగోడు, డిసెంబర్ 26 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, చండూర్ మున్సిపాలిటీలో గల అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన పడిపూజా కార్యక్రమంలో పాల్గొని, దేవాలయం అభివృద్ధికి తనవంతు సహకారంగా 2,01,116 రూపాయలు ప్రకటించిన చండూర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, చండూర్ మాజీ ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న. ఈ కార్యక్రమంలో, గురుస్వాములు కట్ట అంజయ్య, బొమ్మరబోయిన (డీలర్ ) వెంకటేశం, కోడి శ్రీనివాస్, రంగన్ బాయి వెంకన్న, కోడి గిరి బాబు, దోటి వెంకటేశం, ఐతరాజు మలేష్ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లి రామరాజుపై దాడి చేసిన వారిని

# అరెస్టు చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 26 (నినాదం):** నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై దాడి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని సామాజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో బీసీ నాయకత్వాన్ని ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు. మీ ప్రవర్తన రాష్ట్రంలో ఉన్నటువంటి యావత్తు బిసి జనాభా గ్రహిస్తుందని రాజకీయంగా బీసీలను అణచి వేయడానికి కుట్ర పన్ను తున్నారని తక్షణమే పార్టీ అధినాయకత్వం జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెరికెటి శ్రీనివాస్ చారి, భీమగోల శివ, మాకం చంద్రమౌళి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కొత్తగూడెం, డిసెంబరు26(నినాదం): సిరోలు మండల కేంద్రంలో సిఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాస్టర్ సామేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఆరాధనలో క్రిస్టమస్ కేకులు మిఠాయిలు పంచుకొని క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ లీడర్ సలవాది రవి ఆధ్వర్యంలో కేక్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముడుసు యాకోబు, మండడి ప్రభాకర్, యూత్ మండడి శ్రీకాంత్, ముడుసు కృష్ణ, బొడ్డు మహేష్, భాగ్యరాజు, బన్ను, వినయ్, నవీన్, తరుణ్, కమలాకర్, రాజేష్, ప్రవీణ్ కుమార్, అజయ్, హరీష్, మహేష్, వై.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌తో రైతులు అష్టకష్టాలు





**మునుగోడు, డిసెంబర్ 26 (నినాదం):** ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన బుకింగ్ యాప్ తో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు కొంతమంది అన్నదాతలు యూరియా కోసం స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో తెలియక చాలా ఇబ్బంది పడుతున్నారు. మునుగోడు నియోజ కవర్గంలో అన్ని మండలాలలో ఇదే పరిస్థితి నెలకొన్నది. శుక్రవారం మర్రిగూడ మన గ్రూప్ సెంటర్ లో యూరియా కోసం వచ్చిన రైతులు స్లాట్ బుకింగ్ గురించి తెలియక చాలామంది రైతులు వెనుకకు వెళ్లారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందిం చి, రైతులకు గ్రామాల వారీగా అవగాహన కల్పిం చాలని పలువురు రైతులు కోరారు. రైతులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, స్మార్ట్ ఫోన్లు లేనివారు, కౌలు రైతులు, యాప్ వాడకంపై అవగాహన లేకపోవడం ఓటిపి సమస్యలు, పాత పద్ధతిలోనే ఎరువులు ఇవ్వాలని కోరి కలు వంటి కారణాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇది రైతులకు అదనపు కష్ట ముగా మారింది. ఈ యాప్ ద్వారా ఇంటి నుండి బుక్ చేసుకునే సౌకర్యం ఉన్నప్పటికీ సాంకేతిక సమస్యలు, అవగాహన లేని కార ణంగా రైతులు ఇబ్బందికీ గురి అవుతున్నారు. రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, కౌలు రైతులకు ఓటిపి సమస్యలు తలెత్తడం, ఈ యాప్‌లో పంట వివరాలు, భూమి వివరాలు నమోదుచేయడం, బుకింగ్ చేసుకోవటం వంటి కొందరికి కష్టంగా ఉంది. ఒకేసారి ఎక్కువమంది బుక్ చేసుకోవడంతో, కొన్ని సార్లు బుకింగ్ రద్దు అవుతుండటంతో , లేదా డీలర్ల దగ్గర సమస్యలు వస్తుండటం. పాత పద్ధతిలో ఎరువులు కొనాలనుకునే రైతుల సంఖ్య కూడా భారీగా ఉంది. యాప్ విధానం వారికి అదనపు భారంగా అనిపిస్తుంది. ప్రభు త్వం పారదర్శకత కోసం తెచ్చిన కొన్నిచోట్ల అవగాహన మద్దతు లేకపోవడం వలన అక్ర మాలు జరుగుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి.యూరియా కొరతను తీర్చడం, అక్ర మాలను అరికట్టడం, ఎరువులను అందరికి పారదర్శకంగా అందించడం. యాప్ ప్రయో జనాలు ఉన్న, క్షేత్రస్థాయిలో సాంకేతిక పరి జ్ఞానం లేకపోవడం.

సరైన శిక్షణ లేకపోవడం వంటివి రైతులకు అదనపు శ్రమను, కష్టాలను తెచ్చి పెడుతుంది. ఈ సమస్యలను పరిష్కరిం చడా నికి ప్రభుత్వం అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించి. సాంకేతిక సహాయం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని కొందరు అంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

బిజెపి రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్



**మిర్యాలగూడ డిసెంబర్ 26( నినాదం):** రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా బిజెపి సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వార్డులలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకవెళ్లి ప్రజలను చైతన్యం చేసి దేశ భద్రత అసాంఘిక శక్తులను నిలువరించే శక్తి బీజేపీ పార్టీకే ఉంటుంది అలాగే వచ్చే ప్రభుత్వం బీజేపీదే కాబట్టి ఓటర్లను కలిసి ఇంటి ఇంటి ప్రచారం చేయాలనీ కోరారు. అదేవిధంగా ముత్తిరెడ్డి కుంటకుచెందిన చిలుకూరి వెంకటేశ్వరు బిఆర్ఎస్ పార్టీ నుండి, సాధినేని శ్రీనివాస్ రావు, చిలుకూరి శ్యామ్, పురుషోత్తం, బంటు గిరి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, రాజిరెడ్డి, వేణు, దాసరాజు శివ, అశోక్, అభి, నవీన్, బాషా, రవికుమార్‌లు పాల్గొన్నారు.

### జిల్లా అధ్యక్షురాలుని సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్..




**దమ్మపేట, డిసెంబర్ 26 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులకు జిల్లా కేంద్రంలో శుక్రవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలు దేవీ ప్రసన్న పాల్గొని ప్రసంగించారు.నూతన జిల్లా అధ్యక్షు రాలుగా నియమి తులైన తోట దేవిశ్రీ ప్రసన్నను దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు చీకటి కార్తీక్, అశ్వారావుపేట నియో జకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపుల రవితేజ, అశ్వారావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ కిషోర్, ములకలపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షులు కోడిమే వంశీ, అన్నపురెడ్డిపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షులు వేముల నరేష్, చంద్రుగొండ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగు నీరు అందిచండి

- ప్రాజెక్టు పనులను సందర్శించిన ముగ్గురు సర్పంచులు





**మహాముత్తారం, డిసెంబర్ 26 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం, పెగ డపల్లి, ప్రేంనగర్ గ్రామాల నుండి నూత నంగా ఎన్నికైన సర్పంచ్‌లు దేవాదుల ప్రాజెక్టుదగ్గరికి వెళ్లి గోదావరి ఇసుకతీతను పరిశీలించారు. దేవదుల ఎత్తిపోతల పథకం ద్వారా కనుకునూరు, రెడ్డిపల్లి బోర్లగూడెం, పెగడపల్లి, ప్రేమనగర్ గ్రామాలరైతులకు సాగు నీరు అందించాలని కోరారు. దేవా దుల ప్రాజెక్ట్ అక్కడున్నసీఈని కలిసి సమస్య ను వివరించారు. పంట పొలాలకి త్వరగా నీరు అందించాలనికోరగా వారం రోజుల్లో నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. బోర గూడెం గ్రామసర్పంచ్ అజ్మీరా ధరంసింగ్, బోర్లగూడెం మాజీ సర్పంచ్ వనజ కొండల్ రెడ్డి,పెగడపల్లి గ్రామ సర్పంచ్ కొర్ర వినోద జగపతి, ప్రేంనగర్ గ్రామ సర్పంచ్ జాటోత్ రాజు నాయక్, బిఆర్ఎస్ పార్టీ మహాము త్తారం మండల యూత్ అధ్యకుడు జెపాల్ నాయక్, బోర్లగూడెం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పంతకానిరాజు పెగడపల్లి నుండి రాజయ్య కనుకునూర్ నుండి బంధం శ్రీనివాస్ లుపాల్గొన్నారు.

## మహబూబాబాద్ లో కదం తొక్కిన కామ్రేడ్స్

కార్పొరేట్ దోపిడీ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి.







**మహబూబాబాద్ డిసెంబర్ 26(నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100ఏండ్ల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు జరిగిన ఆవిర్భావ దినోత్సవం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ వద్ద సిపిఐజిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ జెండాను ఆవిష్క రించారు.ఈ సందర్భంగా వందలాది మందితో సిపిఐ జిల్లా కార్యాలయం నుండి పట్టణంలో భారీ శతాబ్ది ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బాణాసంచా కాల్చుతూ బ్యాండ్ మరియు ఆటపాటలతో పట్టణంలో కథం తొక్కరు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారది మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ప్రజల కోసంఉద్యమిస్తుం దన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పొరేట్ శక్తులకేఊడిగం చేస్తూ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తు%శీ%దన్నారు. మతోన్మాదానికివ్యతిరేకంగా సిపిఐ పోరాటం చేస్తుందన్నారు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలుఆదాని అంబానీ లకే మోడీ అప్పజెప్పి ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరంచేస్తూ ప్రజల్ని గాలికి వదిలేసాడన్నారు దేశంలో అల్లర్లు సృష్టిస్తూమతోన్మాదం వైపు భారతదేశాన్ని నడి పిస్తున్నాడన్నారు. ఈ దేశంలో బిజెపికివ్యతిరేకంగా ప్రజలకు మద్దతుగా 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ ప్రజలకోసం రాబోవు కాలంలో ఉద్యమిస్తుం దన్నారు. మోడీ ని గద్దె దింపే వరకు ప్రతినభూని కామ్రేడ్స్ అందరూ కదంతోక్కి పోరాడుతామనీ అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ నాడు స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన చరిత్ర అనేకమంది కమ్యూనిస్టులత్యాగాలు దేశంలో ఉన్నాయన్నారు. ఒకవైపు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంమరోవైపు నిరుపేదల పక్షాన పోరాటం చేశామన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో తెలంగాణ ఉద్యమం జిల్లా ఉద్యమం మున్సిపాలిటీ సమస్యలపై అనునిత్యం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు.ముఖ్యంగా 2026 జనవరి 18న ఖమ్మం జిల్లాకేంద్రంలో ఐదు లక్షల మందితో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు శతాబ్ది సభనిర్వహిస్తున్నామని 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని లక్షలాదిమందితో కదంతోక్కి ప్రతిన భూని మోడీని గద్దె దింపే వరకు కమ్యూనిస్టులపోరాటం ఆగదన్నారు కమ్యూనిస్టులను ఎంత అనగదొక్కినా కెరటంలా విరుచుకుపడిబిజెపి మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. ఈసందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు వేలాది మంది కదలి రావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగ చారి,చింతకుంట్ల వెంకన్న,మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, వీరవెల్లి రవి,వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, బానోత్ లింగ్యానాయక్,, జలగం ప్రవీణ్,కేదాసు రమేష్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, కొమ్ము నారాయణ, ఎండిమహమూద్ పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని డా మన్మోహన్ సింగ్ జయంతి నివాళులార్పించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, డిసెంబర్ 26(నినాదం):** భారతదేశ మాజీ ప్రధాని ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆయన చిత్రపటానికి పూలాభిషేకం చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాదులు వేసిన గొప్ప నాయకుడని, ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో దేశం వేగంగా అభివృద్ధి సాధించిందన్నారు. నిరాడంబరమైన జీవితం నిష్కల్మషమైన రాజకీయాలు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

### మానవత్వం పరిమళించే వేడుక "బాక్సింగ్ డే" !

క్రిస్టియన్ పౌర సమాజం జరుపుకునే అత్యంత ప్రధాన పండుగైన "క్రిస్మమస్" వేడుకల తర్వాత 26 డిసెంబర్‌న నిర్వహించుకునే "బాక్సింగ్ దినోత్సవం లేదా బాక్సింగ్ డే" పండుగన సద్భావనలు కలిగిన సంపన్న/ సహృదయ క్రిస్టియన్లు ఉదార స్వభావంతో కార్మిక శ్రామిక వర్గా లతో పాటు నిరుపేదలకు సహితం నగదు, ఆహార పదార్థాలు, బట్ట లు, పలు బహుమతులను ప్రత్యేక 'క్రిస్మస్ బాక్సు'ల్లో అమర్చి ఉచితంగా వితరణ చేస్తారు. 19వ శతాబ్దపు విక్టోరియా యుగంలో ఇంగ్లాండ్‌లో ప్రారం భమైన "బాక్సింగ్ డే" ఆదర్శప్రాయమైన ఆచార సంప్రదా యా లను నేడు విశ్వవ్యాప్త క్రిస్టియన్ సమాజం పాటించడం సంతోష దాయకం.

**దాతృత్వం, దయ, సద్భావనలకు చిరునామా క్రిస్మస్ బాక్సుల పంపిణీ:**

సద్భావనలు, దయ, కరుణ, మానవత్వ పరిమాళాలలను వెదజల్లే దాతృత్వ వేడుకగా క్రిస్మస్ బాక్సుల కానుకలను అవసరార్థులకు పంపిణీలతో పాటు వ్యాపార వాణిజ్య వర్గాలు చేపట్టే డిస్కౌంట్ సేల్‌లో తమకు ఇష్టమైన వస్తువులను కొనుక్కోవడం కూడా ఆచారంగా వస్తున్నది. క్రీడాకారులు, క్రీడాభిమానులు కలిసి వనభోజనాలు, గుర్రపు స్వారీ, ఫుట్ బాల్, క్రికెట్, విలక్షణ దుస్తువులు ధరించి వేటకు వెళ్లడం, తక్కువ ధరలకు వస్తువుల అమ్మకాలు లాంటి పలు కార్యక్రమాలను జనసందోహాల మధ్య నిర్వహించడం కూడా ఒక విశేషంగా చెప్పుకోవాలి. 25 డిసెంబర్‌న నిర్వహించుకున్న "క్రిస్మస్ పండుగ"లో మిగిలిన ఆహార పదార్థాలు, కేకులతో పాటు మరి కొన్ని తినుబండా రాలను చేసుకొని తినడం, బంధుమిత్రులను కలిసి శుభాకాంక్షలు తెలుపుకోవడం 26 డిసెంబర్ రోజున ఘనంగా జరుపుకుంటారు. పర హిత భావనలను పోషించే పేదల పక్షపాతి, మానవతామూర్తి, రుషి తుల్యులు, తొలి క్రిస్టియన్ అమరజీవి 'సెయింట్ స్టీఫెన్' త్యాగాలకు గుర్తుగా 26 డిసెంబర్ రోజును 'సెయింట్ స్టీఫెన్ డే'గా కూడా భావిం చడం జరుగుతున్నది. ప్రతి ఏట బాక్సింగ్ డే రోజున క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించడం కూడా గమనిస్తున్నాం. పలు దేశాలు ప్రభుత్వం సెలవు దినంగా కూడా ప్రకటిస్తున్న బాక్సింగ్ డే రోజున ఏడాది పాటు సేకరించిన చందాలను చర్చిల్లో అర్హులైన పేదలకు అందజేయడం అనే సుసాంప్రదాయం కూడా కొనసాగడం హర్షదాయకం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అక్షరాలకు ఆకలి సెగ...!!

**సర్కారు నిర్లక్ష్యానికి పేద విద్యార్థుల బలి.. పళ్లెంలో గుడ్డు మాయం - వంటగదిలో అప్పుల గాయం!**



**ఇరవై ఏళ్ల చరిత్ర ఉన్న పథకానికి గ్రహణం**

భారతదేశ విద్యా ముఖచిత్రాన్ని మార్చే ఉద్దేశంతో, బడి పిల్లల ఆకలి తీర్చి వారిని అక్షరాల వైపు మళ్లించేందుకు ప్రారంభమైన మధ్యాహ్న భోజన పథకానికి ఇప్పుడు తెలంగాణలో గ్రహణం పట్టింది. సుమారు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో అట్టహాసంగా మొదలైన ఈ పథకం, ఎందరో నిరు పేద విద్యార్థులకు ఆశాదీపంగా నిలిచింది. కానీ, ఇరవై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థా నం తర్వాత కూడా ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో పాలకులు ఘో రంగా విఫలమవుతుండటం సిగ్గుచేటు. నాడు ఆకలి చావులను అరికట్టేందుకు, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు రూపుదిద్దుకున్న ఈ వ్యవస్థ, నేడు ప్రభుత్వ ఉదాసీనత వల్ల కుప్పకూలే స్థితికి చేరుకుంది. అక్షర ఉజ్వల భవిష్య త్తును అందించాల్సిన ప్రభుత్వమే, నేడు పేద విద్యార్థుల పళ్లెంలో పౌష్టికాహా రాన్ని దూరం చేస్తూ వారి కడుపు కొడుతోంది. ఇది కేవలం ఒక పరిపాలనా లోపం కాదు, రెండు దశాబ్దాల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న ప్రభుత్వ వైఫల్యం.

**నినాదాల హోరు - పేదోడి కడుపు బేజారు**

తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామని, పాఠశాలల రూపురేఖలు మార్చేస్తామని గంభీరమైన ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు, కనీసం బడి పిల్లల కడుపు నింపడంలో విఫలమవుతున్నారు. పౌష్టికాహారంలో సింహభాగం వహించే కోడిగుడ్డు, ఇప్పుడు ప్రభుత్వ బడుల మెనూ నుంచి పూర్తిగా కనుమరుగవుతోంది. ఇది కేవలం ధరల పెరుగుదల వల్ల వచ్చిన సమస్య కాదు, ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. నిత్యావసరాల ధరలు చుక్కలను తాకుతుంటే, ప్రభుత్వం మాత్రం ఇంకా రాతి యుగం నాటి ధరలకే బిల్లులు చెల్లిస్తామనడం పాలకుల దివాళాకోరుతనానికి అద్దం పడు తోంది.నగరాల సుందరీకరణకు,ప్రచారాలకు కోట్లు కుమ్మరించే సర్కా రుకు, పేద విద్యార్థులకు గుడ్డు పెట్టడానికి నిధులు దొరకకపోవడం విచారకరం.

**అగాథంలో కోడిగుడ్డు ధర - అప్పుల ఊబిలో వంటమ్మలు**

మార్కెట్‌లో ఒక్కో కోడిగుడ్డు ధర ఎనిమిదిన్నర రూపాయల వద్ద నిప్పులు చెరుగుతుంటే, సర్కారు మాత్రం ఆరు రూపాయల 'చిల్లర' విదిలించి చేతులు దులుపుకుంటోంది. ఈ రెండున్నర రూపాయల వ్యత్యాసం సామాన్య వంట కార్మికుల పాలిట శాపంగా మారింది. తమ కడుపులు మాడుతున్నా, పిల్లలు ఆకలితో ఉండకూడదన్న మానవతా దృక్పథంతో ఇప్పటివరకు వడ్డీల కు అప్పులు తెచ్చి మరీ గుడ్లు పెట్టిన వంటమ్మలు, ఇప్పుడు అప్పులు పుట్టక, పాత అప్పులు తీర్చలేక విలవిల్లాడుతున్నారు. పిల్లల పళ్లెంలో గుడ్డు పెట్టాలంటే సొంత ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పించింది. నిధుల విడుదల కోసం గ్రీన్ ఛానెల్ అని గొప్పగా చెప్పుకున్నా, మూడు 4 నెలల నుండి బిల్లులు రాకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ట.

**గ్రీన్ ఛానెల్ ఒక కంటితుడుపు - నిధుల కేటాయింపులో అన్యాయం**

వంటకు అవసరమైన నూనె, పప్పులు, కూరగాయల ధరలు గత ఏడాదిలో రెట్టింపయ్యాయి. ప్రభుత్వం ఇచ్చే కుకింగ్ కాస్ట్ కనీసం కట్టెలకు లేదా గ్యాస్ సిలిండర్‌కు కూడా సరిపోవడం లేదు. "పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు మేము అడుక్కుతినాలా?" అని వంట కార్మికులు విద్యా డైరెక్టర్ కార్యాలయం వద్ద గొంతు చించుకుంటున్నా, అధికారుల చెవులకు ఆ వేదన చేరకపోవడం హేయమైన చర్య. 3-4 నెలల నుండి బకాయిలు చెల్లించకుండా పిల్లలకు పౌష్టికాహారం అందాలని కోరుకోవడం అంటే, ఎండిన చెట్టుకు నీళ్లు పోయకుండా పండ్లు ఆశించడమే. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వంట కార్మికుల ఇళ్లలో పొయ్యి వెలగడం లేదు, అటు బడి పిల్లల పళ్లెంలో పోషకాలు అందడం లేదు. ఇరవై ఏళ్ల చరిత్ర గల ఈ పథకానికి ఇంతటి దైన్యం గతంలో ఎన్నడూ లేదు.

**పౌష్టికాహార లోపం - భావి భారత పౌరుల దైన్యం**

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లల్లో అత్యధికులు రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందినవారు. పౌష్టికాహారం అందకపోతే విద్యార్థులు రక్తహీనతకు, ఎదుగుదల లోపానికి గురవుతారని వైద్యులు హెచ్చరిస్తున్నా పాలకులకు పట్టడం లేదు. భవనాల రంగులు మార్చి, పబ్లిసిటీ కోసం కోట్లు ఖర్చు చేసే ప్రభుత్వం, పిల్లల కడుపు నింపే విషయంలో మాత్రం 'నిధుల కొరత' అని సాకులు వెతకడం దుర్మార్గం. పౌష్టికాహారం లేని చదువు, పేద విద్యార్థులను మేధోపరంగా, శారీరకపరంగా వెనక్కి నెట్టివేస్తోంది. ఇది కేవలం ఒక పథకం వైఫల్యం కాదు, ఒక తరానికి ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. పేద విద్యార్థుల పట్ల చూపుతున్న ఈ వివక్ష సమాజానికే ఒక మాయని మచ్చ.

**పాలకులు కళ్లు తెరవాలి - పౌష్టికాహారాన్ని కాపాడాలి**

కేవలం నినాదాలు, వాగ్దానాలతో పేదవాడి ఆకలి తీరదు. తక్షణమే మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడిగుడ్డు మరియు వంట ఖర్చుల ధరలను సవరించాలి. పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేసి వంట కార్మికులను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించాలి. గ్రీన్ ఛానెల్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసి, ప్రతి నెలా నిర్ణీత సమయంలో నిధులు అందేలా చూడాలి. లేనిపక్షంలో, అక్షరాల సాక్షిగా సాగుతున్న ఈ ఆకలి దొమ్మీకి ప్రభుత్వం జవాబుదారీ కావాల్సి ఉంటుంది. విద్యా డైరెక్టర్ కార్యాలయం ముందున్న ధర్నా ఇప్పుడప్పుడే ఆగేలా లేదు, అది ఒక మహా ఉద్యమంగా మారి ప్రభుత్వంపై తిరగబడకముందే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. రెండు దశాబ్దాల నాటి ఈ పౌష్టికాహార యజ్ఞాన్ని నిర్వీర్యం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా పాలకులదే.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863